ప్రజాశక్తి

శుక్రవారం 17 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

శీతకన్ను

- బందరు పోర్టుకు నిధులు శూన్యం
- కృష్ణాడెల్టాకు అరకొరగానే నిధులు
- నదిపై బ్యారేజీల ఊసే లేదు
- కిడ్నీవ్యాధి నివారణకు చర్యలు నిల్
- విమానాశ్రయ అభివృద్ధికి రూ.22 కోట్లు
- మెట్రో రైలు ప్రాజెక్టు విస్మరణ

ప్రజాశక్తి-కృష్ణా, విజయవాడ ప్రతినిధులు

రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని కీలక ప్రాజెక్టులకు కేటాయింపులు జరపలేదు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన గురువారం నూతన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్లో కృష్ణాడెల్టా ఆధునీకరణకు అరకొర నిధులు కేటాయించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వం చెబుతున్నా మచిలీపట్నం పోర్టుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన ఎన్‌టిఆర్ జిల్లాలో, దిగువన నిర్మించాల్సిన మరో మూడు బ్యారేజీలకు బడ్జెట్లో మొండిచేయి చూపారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి అవసరమైన నిధుల్లో రూ.4 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణంగా సమకూరుస్తోంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.1313 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ప్రకాశం బ్యారేజీకి దిగువన పెనమలూరు మండలం చోడవరం, మోపిదేవి మండలం బండికోళ్లలంక గ్రామాల వద్ద కృష్ణానదిపై రెండు బ్యారేజీలకు రూ. 4వేల కోట్లకుపైగా అంచనాలతో డిపిఆర్‌ను రూపొందించారు. కృష్ణాడెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. దీనికి వేలాది కోట్లు అవసరం అవుతాయి. అయితే కృష్ణాడెల్టాకు కేవలం రూ.278 కోట్లు మాత్రమే కేటాయించింది. గతంలో రూ.500 కోట్లు కేటాయించినా సగం కూడా ఖర్చు చేయలేదు. ఈ పరిస్థితుల్లో కేటాయించిన నిధులు కాల్వలు, డ్రయిన్ల నిర్వహణకు మినహా డెల్టా ఆధునీకరణకు ఉపయోగపడే పరిస్థితి లేదు. గన్నవరం (విజయవాడ) విమానాశ్రయ (మిగతా 6లో)

దుర్గగుడిలో ఆర్థిక శాఖ బృందం పూజలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2023-2024 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు విజయవాడ కనక దుర్గమ్మ వద్ద ఉంచి పూజలు జరిపించారు. దుర్గమ్మ ఆశీస్సులు, ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి, కార్యదర్శులు కె.వి.వి.సత్యనారాయణ, ఎస్.గుల్జార్ పాల్గొన్నారు. వీరికి దుర్గగుడి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.భ్రమరాంబ స్వాగతం పలికారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

విజయవాడకు అన్యాయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి నగరాలకు స్మార్ట్ సిటీల ప్రాజెక్టు కింద రూ.50 కోట్ల చొప్పున కేటాయించి, విజయవాడ తదితర నగరాలకు మొండి చేయి చూపారు. విజయవాడ నుండి అమరావతి వరకు మెట్రోరైల్ ప్రాజెక్టు ఊసేలేదు. కేవలం రూ.3 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఉన్న రాజధానికే నిధులు కేటాయించలేని ప్రభుత్వం కొత్త రాజధాని గురించి మాట్లాడటం ఆక్షేపనీయం. కేంద్ర బడ్జెట్లో అమరావతికి గత ఆరేళ్ల నుండి నిధులు కేటాయించలేదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడంలేదు.రాజధాని భూములు అమ్మి సొమ్ము చేసుకోవాలనే దష్టి తప్ప, రాజధాని అభివృద్ధి ఊసేలేదు.

వేదాద్రి ఎత్తిపోతలకు కేటాయింపులు శూన్యం

టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ముక్త్యాలలోని వైఎస్ఆర్ వేదాద్రి ఎత్తిపోతల పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. 38 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే రూ.500 కోట్ల అంచనా విలువ కలిగిన ఈ పథకాన్ని పూర్తిగా విస్మరించారు. ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లింపులు లేక సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేసిన పరిస్థితి ఉంది. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి బాధితులను ఆదుకునేందుకు కూడా నిధులు కేటాయించలేదు. రాజధాని ప్రాంతంగా ఉన్న విజయవాడను పూర్తిగా విస్మరించారు.

ఉపాధి, పారిశ్రామికాభివద్ధికి తోడ్పాటు

విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు

పరిశ్రమలు, వాణిజ్యానికి రూ.2,602 కోట్లు కేటాయించడం హర్షణీయం. ఈ కేటాయింపులు పరిశ్రమలు, మౌలిక సదుపాయల అభివద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. వివిధ రంగాల్లో ఉత్పాదక సామర్థ్యాలను వెలికితీస్తూ, ఉపాధి కల్పనను ప్రోత్సహించేలా బడ్జెట్ కేటాయింపులున్నాయి. సూక్ష్మ, చిన్న తరహా సంస్థలు క్లస్టర్ అభివద్ధి (ఎన్ఎస్ఇసిడిపి) ప్రాజెక్టుల కింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఏపీ ప్రభుత్వం ఐదు క్లస్టర్ల నిర్మాణానికి అనుమతి సాధించడం గర్వకారణం. రాష్ట్రప్రభుత్వం...జాతీయ పారిశ్రామిక వాడల అభివద్ధి సంస్థ విశాఖపట్నం నోడ్లోని నక్కపల్లి క్లస్టర్, శ్రీకాళహస్తి-ఏర్పేడు నోడ్లోని చిత్తూరు సౌత్ క్లస్టర్, విశాఖపట్నం చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐసీ) కింద కడప నోడ్ కొప్పర్తి క్లస్టర్లో పారిశ్రామిక వాడల అభివద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఆమోదం తెల్పడం శు భపరిణామం.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రూపకల్పన

కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన జరిగింది. ఏ ఒక్క వర్గాన్నీ ఈ బడ్జెట్లో విస్మరించలేదు. అన్ని వర్గాల ప్రజలకు సమపాళ్లలో నిధులు కేటాయింపు జరిగింది. దేశంలోనే ఒక మంచి బడ్జెట్‌ను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రానున్న కాలంలో రాష్ట్ర ప్రగతికి ఈ బడ్జెట్ ఒక సూచిక.

కిడ్నీవ్యాధి నివారణకు, రెండు బ్యారేజీల నిర్మాణానికి కేటాయింపుల్లేవు

సిపిఎం ఎన్ఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు

బడ్జెట్లో, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలను పూర్తిగా విస్మరించారు. సంక్షేమం, అభివృద్ధి అనేది అధికార పార్టీ మాటల్లో తప్ప ఆచరణలో మాత్రం అమలుకావడంలేదు. ఎ. కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి నివారణకు ఎటువంటి నిధులు కేటాయించలేదు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజి దిగువన రెండు బ్యారేజీల అంశం ప్రస్తావనకు కూడా రాలేదు.

విజయవాడకు నిధులు శూన్యం

సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విజయవాడ నగరాభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయింపులు లేవు. మాటలు కోటలు దాటుతుంటే...ఆచరణ గడప దాటడం (మిగతా 6లో)

టెన్త్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోండి

కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానసిక ప్రశాంతతో పదవ తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని, పాఠ్యాంశంలోని భావాన్ని పూర్తిగా అర్థం చేసుకొని పరీక్ష రా మంచి ఫలితాలు సాధించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు విద్యార్థులకు సూచించారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో గురువారం ఆయన విజయవాడ వన్‌టౌన్‌లోని తెలప్రోలు బాపనయ్య ఎయిడెడ్ పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల విద్య ప్రమాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ పదో పరీక్షలను ఎదుర్కొనేందుకు కేవలం 15 రోజులు మాత్రమే వ్యవధి ఉందన్నారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థులు ముందుగా ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుకు సంబంధించిన భావాన్ని పూర్తిగా అర్థంచేసుకోగలిగితే పరీక్షలను ఎదుర్కోవడం సునాయాసమవుతుందన్నారు. మానసిక ప్రశాంతతో విద్యపై శ్రద్ధ పెట్టి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఫలితాలు సాధించడంలో పోటీతత్వం ఉండాలన్నారు. పదో తరగతి పరీక్షలే జీవితానికి కీలకమైన మలుపని, మంచి ఫలితాలను సాధిస్తే ఉన్నత చదువులకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చి దిద్దడంలో తల్లిదండ్రుల కంటే అధిక ప్రాధాన్యం ఉపాధ్యాయులదే అన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై మరింత ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. పరీక్షలను ఎదుర్కొనే విధానం, ప్రశ్నలకు జవాబులు రాయడం వంటి విషయాలను ముందుగానే తెలిపేందుకు కషి చేయాలన్నారు. ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు కేవలం ఆరు పేపర్లు మాత్రమే రాయాల్సి ఉందని, పరీక్షకు పరీక్షకు మధ్య రెండు రోజుల వ్యవధి ఉన్నందున రాయాల్సిన సబ్జెక్టును విద్యార్థులకు పూర్తిగా విశదీకరించి పరీక్షకు సన్నద్ధపరచాలన్నారు. నూరు శాతం ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా తెలప్రోలు బాపనయ్య ఎయిడెడ్ పాఠశాలను నగరంలో అగ్రగామిగా పాఠశాలను నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మాధురి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

మచిలీపట్నం మేయర్ పీఠం ఎవరిదో ?

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నం నగరపాలక సంస్థ పాలకవర్గం కొలువు తీరి నేటితో రెండేళ్లు పూర్తి అవుతుంది. నగర మేయర్ పీఠం ఎవరిదన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. మచిలీపట్నం నగరపాలక సంస్థగా ఏర్పడి కొలువు తీరిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ల పదవీకాలం రెండేళ్ళకేనని, తర్వాత మూడేళ్లు మరో ముగ్గురు ఆ పదవులను అలంకరిస్తారని ఆనాడే మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) నిర్ణయించి వైకాపా కార్పొరేటర్లకు చెప్పారన్న విషయం విదితమే. కాగా తొలి రెండేళ్ల కాలంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లుగా కవిత, లంకా సూరిబాబు పేర్లను ప్రకటించారు. అలాగే తర్వాత మూడేళ్ళ కాలానికి మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లను ప్రకటించారు. రెండేళ్ల పదవీ కాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో తమ నాయకుడు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు రాజీనామాలకు సిద్ధమని ప్రస్తుత మేయర్, డిప్యూటీ మేయర్లు చెబుతున్నట్లు తెలుస్తుంది. అయితే రెండో డిప్యూటీ మేయర్ పదవి నియామకంపై ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే క్రమంలో కొన్ని నెలలు ఆలస్యం జరిగింది. దీంతో డిప్యూటీ మేయర్ ఆలస్యంగా బాధ్యతలు చేపట్టారని, మరో ఆరు నెలలు అవకాశం ఇవ్వాలని డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు కోరుతున్నట్లుగా సమాచారం. అయితే మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లనే ప్రకటి స్తారని వారే ప్రమాణ స్వీకా రాలు చేస్తారని, ఎమ్మెల్యే నాని గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూపులు చూస్తు న్నారని అభి మానులు స్పష్టం చేస్తున్నారు. కాగా కొత్త కొలువు ఎప్పుడో, ప్రమాణ స్వీకారాలు ఎవరూ చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

ఇంటర్ పరీక్షలకు 1531 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలో సెట్ నెంబర్ -1 ను గురువారం ఎంపికచేశారు. పరీక్షలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో ఏర్పాటుచేసిన 148 పరీక్షా కేంద్రాల ద్వారా మొత్తం 49,009 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1531 మంది గైర్హాజరుకాగా 47478 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1610 మంది విద్యార్థులకుగాను 1521 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 89 మంది విద్యార్థులు హాజరయ్యారు. హాజరుశాతం పరిశీలిస్తే 96.8 శాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారుల సమిష్టి కృషితో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ఐవో రవికుమార్ తెలిపారు.

రోడ్ల నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని విద్యాధరపురం కబేళా సెంటర్ వద్ద భగత్ సింగ్‌నగర్‌లో సిమెంట్ రోడ్డు పై భాగంలో వేస్తున్నారనీ, కాలనీలోని కింద భాగంలో వున్న రోడ్లు కూడా వేయాలని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం కోటేశ్వరరావు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. భగత్ సింగ్‌నగర్‌లోని కింద భాగంలోని రోడ్లు వేయకపోతే లోతట్టుగా వుండటం వలన వర్షాలు వస్తే మునిగి పోయే ప్రమాదం వుందని కోటేశ్వరరావు సర్కిల్-1 ఎక్జుక్యూటీవ్ ఇంజనీర్ నారాయణమూర్తి దృష్టికి పరిస్థితిని తీసుకెళ్ళారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈనెల 19న విద్యా దీవెన కార్యక్రమంపై తిరువూరు వస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో వైపి రెడ్డి ఉపాధి కూలీలను కోరారు. గురువారం ఆయన ఉపాధి హామీ సిబ్బందితో మండల పరిషత్ సమావేశ మందిరంలో సమా వేశ మయ్యారు. ఏపీఓ వెంకటేశ్వరరావు, ఏవో సబిత పాల్గొన్నారు.

బచ్చుల అర్జునుడు సేవలు మరువలేనివి

బచ్చుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు కీర్తిశేషులు బచ్చుల అర్జునుడు చిత్రపటానికి విజయవాడ రూరల్ పార్టీ నేతలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గుంటక సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్య రాజులు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీగా కొనసాగుతూనే 2020వ సంవత్సరం వరకు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారని, 2020లో టీడీపీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా పనిచేశారన్నారు. రెండేళ్లక్రితం గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పార్టీ నియమిస్తే పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టి అక్కడ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తూ వచ్చారని గుర్తు చేశారు. పార్టీలో వివిధ హెూదా ల్లో పనిచేసినా అందరితో ఎంతో స్నేహభావంతో ఉండేవారని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా అధికార పక్షం చేసే అస్తవ్యస్త విధానాలపై వీరోచితంగా పోరాడారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీకి ఎనలేని సేవలందించిన ఆయన లేని లోటు పూడ్చ లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అర్జునుడు కుమారులు బోసు, నాగబాబు, గంపా శ్రీనివాస్ యాదవ్, కందుల లీల,వెంకటరామయ్య, తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కష్టాలు తీర్చాలని ధర్నా

ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ డివిఆర్ కాలనీలో మంచినీటి ఎద్దడి నివారించాలని మహిళలు ఖాళీ బిందెలతో గురువారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మద్యం ఏరులై పారుతుందని, మంచినీరు మాత్రం దొరకడం లేదన్నారు. ప్రజల అర్థనాదాలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినబడడం లేదన్నారు. నందిగామ పట్టణంలో రమణ కాలనీ నందు గత 25 రోజులుగా తాగునీరు లేక అల్లాడుతున్న ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు, మహిళ నేతలు, తెదేపా నేతలతో కలసి వాటర్ ట్యాంక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. 17,18 వార్డులలో మంచినీరు వచ్చి 25 రోజులు అయ్యిందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నందిగామలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలని చాలా ప్రతిష్టాత్మకంగా 90 కోట్ల ప్రాజెక్ట్ తీసుకువచ్చామని,ఆ ప్రాజెక్ట్ ను రివర్స్ టెండరింగ్ పేరుతో 4 ఏళ్ల నుండి కనీసం కోటి రూపాయల పని కూడా చేయలేదన్నారు.

జగ్గయ్యపేటలో కుక్కల బెడద

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో బుద్ధుడు విగ్రహ రోడ్డులో ఒక వ్యక్తి బైక్ మీద వెళుతుండగా వెంబడించి కరిచాయి. వసతి గహం చుట్టూ ప్రక్క ప్రాంతాల్లో కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నాయి. ఈ కుక్కలు పిల్లులును, పెద్దవారును కూడా గాయ పరుస్తున్నాయి. ఈ కుక్కలు పరిసర ఇండ్లలోకి వెళ్లి గాయ పరుస్తున్నాయి. నిత్యా అవసరాలకు వెళ్లే వారిపై చిన్న పెద్ద అనే తేడా లేకుండా వారిపై కుక్కలు గాయ పరుస్తున్నాయి. అదికారులు స్పందిం చి కుక్కలు బారి నుంచి కాపాడాలని కొరుతున్నారు.

ఘనంగా ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని చెరువు బజార్‌లోని సీతారామ మందిరం చిన్న రామాల యంలో శ్రీ హనుమత్ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి వారి ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా గురువారం దేవాలయాన్ని పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక చెరువు బజార్ నందు చిన్న రామాలయం పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను కషితో తిరుమల తిరుపతి దేవస్థానం, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా సామినేని ఉదయభాను తమ వంతు విరాళంగా స్వామి వారి ప్రతిష్ట మహెూత్సవానికి రెండు లక్షల రూపాయలు అందించారన్నారు. జగ్గయ్యపేట కమ్యూనిటీ హెల్త్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, పిఏ ప్రసాద్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

ప్రజాశకి-అజిత్‌సింగ్‌నగర్ : మతిస్థిమితం లేని వివాహిత ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌కు చెందిన ఓ మతిస్థితితంలేని వివాహిత అదృశ్యమవ్వడంపట్ల ఆమె అక్క పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అమరజీవి త్యాగం ఎనలేనిది : వెలంపల్లి



అమరజీవికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు

భవానీపురంలోని వైసిపి కార్యాలయంలో

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం పోరాడి ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. గురువారం స్థానిక విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద వున్న పొట్టి శ్రీ రాములు విగ్రహం వద్ద అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతరం కేకు కట్ చేశారు. అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొండపల్లి బుజ్జి, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, పెనుగొండ సుబ్బారాయుడు, కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, సాదు సత్యనారాయణ, శేగు వెంకటేశ్వరరావు, గొంట్ల రామ మోహన్, బచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 37వ డివిజన్ జనసేన అధ్యక్షులు సింగినంశెట్టి రాము గుప్తా ఆధ్వర్యంలో సామారంగం చౌక్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఘనంగా నివాళులర్పించారు. తవ్వా మారుతి, తాత శ్రీనివాసరావు, నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాథం, వెన్న శివశంకర్, డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, కొరగంజి వెంకటరమణ, నగర కమిటీ కార్యదర్శి పొట్ట సాయికుమార్, సహాయ కార్యదర్శి గన్నుశంకర్, నరేష్; 41 డివిజన్ నాయకులు ఎం. హనుమాన్, బంటుమిల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్టానికి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిది
-పల్లపోతు మురళీకృష్ణ, కొనకళ్ళ విద్యాధరరావు

ప్రజాశక్తి - భవానీపురం : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, ఆయన సేవలు మరువలేనివని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లపోతు మురళి కష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా భవానీపురం ఎన్‌టిఆర్ జిల్లా వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లపోతు మురళి కష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత తుకారాం, 39, 40, 41, 43 డివిజన్ల కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎం.డి. ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, వాణిజ్య విభాగం జోనల్ ఇన్‌చార్జ్ నాళం నాగేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తనబుద్ధి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రీవియన్స్ సెల్ అధ్యక్షులు కేసరి కష్ణా రెడ్డి, జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు ముద్దు లక్ష్మి, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పొలిమెట్ల శరత్, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, క్వాలిటీ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు : తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రా ణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరా ములకు, మధుమేహంలో ప్రముఖ పా త్ర పోషించే ఇన్సులిన్ ను తయారు చేసిన శాస్త్రవేత్త జాన్ రికర్డ్ మేక్లి యాడ్ జయంతిని మండలంలోని ఎర్రమాడు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు నిర్వహిం చారు. ఈసందర్భంగా ఇరువురి చిత్ర పటాలకు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.హరికష్ణ, ఉపాధ్యాయులు ఎం.శ్రీ నివాసరావు, ఎన్.విజయకుమార్, దు ర్గాభవాని తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్, నగర పంచాయతీ కార్యాలయాల్లో కూడా అధికారులు పొట్టి శ్రీరాముల జయంతిని నిర్వహించారు. ఎంపిడిఓ నాగేశ్వరరావు, కమిషనర్ బాలకష్ణ లు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ - వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, పట్టణ పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ మారం అమరయ్య, పాకాలపాటి కిరణ్, కో ఆప్షన్ దాసు, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, నాయకులు బొబ్బిళ్ళపాటి గోపాలకష్ణ సాయి పాల్గొన్నారు .**ప్రజాశక్తి కంచికచర్ల :** స్థానిక పెద్ద బజారు లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైసిపి నాయకులు దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాస్, కొఠారు పూర్ణ, ఆర్య వైశ్య సంఘం నాయకుడు దొడ్డా మోహన్ రావు, గుండా దుర్గారావు, జిల్లా హనుమంతు విశ్వనాథం, జూలూరు శేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు సూదుల సోమశేఖర్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గ్రంథాలయంలో మాజీ గ్రంథాలయాదికారి రంగిశెట్టి వెంకటేశ్వర రావు తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపీడీవో కె బాల శంకరరావు, తహశీల్దార్ వి రాజకుమారి, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, హౌసింగ్ ఏఈ నరశింహారావు తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి - గంపలగూడెం :** స్థానిక గాంధీ సెంటర్లో గురువారం ఘనంగా పొట్టి శ్రీరాములు వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్ సత్యంబాబు ఆధ్వర్యంలో జరిగింది. పుర ప్రముఖులు కే సత్యంబాబు, కె నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పద్మ కుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాంధీ జెడ్పీటీసీ నాగమణి అధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో అప్సరా కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జగ్గయ్యపేట పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), కష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడిసె పరంధామ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ నందుగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంనకు తెదేపా శ్రేణులతో కలిసి జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నూకల కుమార్ రాజా, గట్టిడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మేయర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి గురువారం 46వ డివిజన్లోని డాక్టర్ కె.ఎల్ రావు పార్క్‌ను పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇఇ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎఎన్‌యు విసిని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రామ్ గోపాల్ వర్మ స్త్రీలను, వారి ఆత్మాభిమానాన్ని అతి హీనంగా కించపరచటంతోపాటు తిని, తాగి, తిరుగుతూ చదువును నిర్లక్ష్యం చేయాలంటూ వ్యాఖ్యానించడం పట్ల నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) రాష్ట్ర సహాయ కార్యదర్శి వైష్ణవి శ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఎన్‌యు విసి సమక్షంలో వర్మ ఈ వ్యాఖ్యలు చేశారని, అయినా విసి నోరుమెదపలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎఎన్‌యు విసిని సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

లపు కృష్ణాజిల్లాకు వర్ష సూచన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో మూడు రోజులపాడు వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో శనివారం ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

ఆంధ్రరత్న భవన్లో....

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో గురువారం కాంగ్రెస్ శ్రేణులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహ రావు, ఎపిసిసి లీగల్ సెల్ చైర్మన్ వి.గురునాధం తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ అభివృద్ధికి లక్ష విరాళం

ప్రజాశక్తి -ఉయ్యూరు : విద్యనభ్యసించిన ఎందరో ఉన్నత స్థాయికిచేరుకునేందుకు తోడ్పడిన వెలగపూడి రామ కృష్ణ మెమోరియల్ పాఠశాల (వీఆర్ కెఎం పాఠశాల) అభివృద్ధికి సాయం చేయడం ద్వారా మరింత మంది విద్యార్థులకు మేలు కలుగు తుందని కేసీపీ చక్కెర కర్మాగార యూనిట్ హెడ్ వై.సీతారామదాస్ అన్నారు. పాఠశాల అభివృద్ధికి కేసీపీ, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావుకు గురువారం అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాల, ఉపాధ్యాయులకు పేరు తేవాలన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కేసీ పీ డీజీఎం ఫైనాన్స్ ఎస్. సంపత్కుమార్, రోటరీ సభ్యులు అనీస్, నాగసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కళాశాలలో జనరల్, వత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 218 మందికి ఐదుగురు గైర్హాజరు కావడంతో 213 మంది పరీక్షలు రాశారు. ఈ కాలేజీలోని పరీక్ష కేంద్రాలను వత్తి విద్యా కోర్సుల కృష్ణాజిల్లా అధికారి బి.ఎస్.ఆర్.వి .ప్రసాద్ (మచిలీపట్నం) పరిశీలించారు. ఈ పరీక్షలకు డిపా ర్టమెంటల్ ఆఫీసర్గా ఎల్.హిరణ్మయి (మచిలీపట్నం), చీఫ్ సూపరింటెండెంట్ గా కళాశాల లెక్కల అధ్యాపకులు కే కిరణ్ కుమార్(మొవ్వ) వ్యవహరించారు. విద్యార్థులు రెండవ లాంగ్వేజ్ గా తీసుకున్న తెలుగు, హిందీ , సంస్కృతం సబ్జెక్టులలో పరీక్షలు రాశారు.

12,908 గృహాల నిర్మాణాలు పూర్తి

- కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి -కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి, సీసీఎల్ఏ సాయి ప్రసాద్ తదితరులు అమరావతి సచివాలయం నుంచి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రీసర్వే, హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లా ప్రగతి వివరించారు. కృష్ణా జిల్లాలో గృహనిర్మాణం ప్రగతి కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో మొత్తం 93,245 గృహాలు మంజూరు చేయగా 85,290 గ్రౌండింగ్ అయ్యాయని, 12,908 గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. పూర్తయిన కాగా. 12,908 గృహాల్లో 75 శాతం ఇళ్లకు విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గ్రౌండింగ్ అయిన 85,290 గృహాలకు గాను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన 36,630 మందికి రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది నాటికి 5 లక్షల గృహాలు పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కృష్ణాజిల్లాలో 16,871 గృహాల పూర్తి లక్ష్యానికి గాను 12,909 గృహాలు పూర్తి చేసి 77 శాతం లక్ష్య సాధన చేసినట్లు తెలిపారు.ఈ వీడియోకాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా. అపరాజితసింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ మరియు హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్య నారాయణ, డిపిఓ నాగేశ్వరనాయక్, ఏడీ సర్వే గోపాల్ రాజా, డిఆర్డిఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఒరిగిన విద్యుత్ స్తంభాలు, తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కోడూరు : ఇటీవల కాలంలో కోడూరు నుండి పోటుమీద గ్రామం వరకు వేస్తున్న తారు రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా జరుగు వానిపాలెం గ్రామంలో ఆరు నెలల క్రితం వేసిన విద్యుత్ స్తంభాల నిర్మాణం సరిగ్గా చేయకపోవడంతో మూడు స్తంభాలు ఒరిగి రోడ్డు అవతలి వైపు ఉన్న విద్యుత్ స్తంభాల వైర్లకు తగలడంతో విద్యుత్ కు అంతరాయం కలిగి పెను ప్రమాదం తప్పింది. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ స్తంభాలు నిర్మాణం పటిష్టంగా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కల్లాల్లోనే మినుము...
రైతు గుండెల్లో గుబులు

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి మండలంలోని 19 గ్రామ పంచాయితీ పరిధిలో మినుము 70 శాతం దాకా పొలాలపైనే ఉంది. ఆకాశంలో వాతావరణం మార్పుతో రైతు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కుప్పలపై కప్పుకోవడానికి ప్రభుత్వం పరదాలైనా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ సీహెచ్ రాంబొట్లు తెలిపారు. ఉయ్యూరు సెక్షన్, సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఉదయం10 గంటల 30 నుండి మధ్యాహ్నం 1 గంట 30 నిముషాల వరకు వినియోగదారుల నుండి సమస్యలు స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలో ఉయ్యూరు, తోట్లవల్లూరు, మోపిదేవి, ఘంటశాల, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం, పిట్టలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కోడూరు మండల జడ్పిటిసి యాదవరెడ్డి వెంకటసత్యనారయణ పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు త్వరలో జరిగేపబ్లిక్ పరీక్షలలోనూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులకు పాఠశాలలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని నాడు నేడు పనులు పరిశీలించి విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి టి.వి.యం రామదాసు ఉన్నారు.

వంతెన నిర్మించాలని డిమాండ్

ప్రజాశక్తి-కోడూరు : లింగన్న కోడుపై కూలిన వంతెన పునర్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోడూరు మండల టిడిపి నేతలు డిమాండ్ చేశారు. గురువారం కోడూరు గ్రామపంచాయతీ శివారు నరసింహపురం గ్రామ సమీపంలో కూలిన వంతెనను మండల టిడిపి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు మండల కేంద్రం నుంచి నరసింహపురం గ్రామం మీదుగా సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామాలకు అతితక్కువ దూరంలో వెళ్లే రహదారి మధ్యలో లింగన్న కోడుపై ఉన్న వంతెన శిధిలావస్థకు చేరి కూలిపోయేదాకా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. వంతెన కూలుట కారణంగా సాలెంపాలెం, వేణుగోపాలపురం గ్రామ ప్రజలు కోడూరు వచ్చేందుకు, నరసింహపురం గ్రామ రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకునేందుకు ఐదు నుంచి ఆరు కిలోమీటర్లు దూరం తిరిగి రావాల్సి వస్తుందని తెలిపారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఈ విషయంపై దష్టి సారించి లింగన్న కోడుపై వెంటనే వంతెన పునర్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ,టిడిపి నాయకులు కాగిత రామారావు, అద్దంకి పాండురంగారావు, బడే గాంధీ, పూతబోయిన శ్రీనివాసరావు, అప్పికట్ల రవీంద్ర,బడే పిచ్చియ్య, బొడ్డు వెంకన్న, మేకా రమేష్, దోనేపూడి బాబుజి పాల్గొన్నారు.

గుడివాడలో...

బంటుమిల్లిలో...

'చలో ఢిల్లీ' జయప్రదానికి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీ ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక పోరాట ప్రదర్శనను ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి విజ్ఞప్తి చేశారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వద్దగల మినీ ట్రాన్స్ పోర్ట్ ఆటో స్టాండ్ వద్ద ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాలను సిపిఎం నాయకులతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక వాగ్దానాలు చేశారని నేటికీ ఏ ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధర ఇస్తానని చెప్పి రైతులను మోసం చేశారని ఇప్పటికి రైతుల ఆత్మహత్యలు ఆగలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, ఉమా మహేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విఠల్ కోరుమిల్లి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండ, ఐద్వా కార్యదర్శి రజిని, హఫీజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండల పరిధిలోని కంచడం, బరిపాడు, ముంజులూరు, మనివేశ్వరం, బాసిన,పాడు గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సెక్రెటరీ సభ్యురాలు ధనశ్రీ, మండల కార్యదర్శి మాజేటి శివ, శ్రీనివాసరావు, ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

టైటన్ వరల్డ్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బెంజిసర్కిల్ సమీపంలోని ఎం.జి.రోడ్డులో టైటన్ వరల్డ్, హీలియోస్, ఫాస్ట్రాక్ స్టోర్‌ను టైటన్ కంపెనీ రీజనల్ బిజినెస్ హెడ్ ఆర్.శరద్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న స్టైల్స్, పర్సనాలిటీకి సరిపోయే వాచీలను స్టోర్‌లో అందించనున్నట్లు తెలిపారు. టైటన్ రాగా ద్వారా కొత్త మసాబా కలెక్షన్స్, ఫాస్ట్రాక్ రిఫ్లెక్స్ వోక్స్ వంటి స్మార్ట్ వాచీలు, సోనాటా బ్రాండ్ సర్వీస్‌ను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఇదే స్టోర్‌లో టైటన్ ఐ ప్లస్ కళ్లద్దాలు కూడా ఉంటాయని తెలిపారు. టైటన్ బ్రాండ్ అన్ని రకాలైన వాచీలతో పాటు అంతర్జాతీయ బ్రాండ్ వాచీలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. టైటన్ వరల్డ్ షోరూమ్ ప్రారంభం సందర్భంగా ఈ నెల 19వ తేదీ వరకు అన్ని బ్రాండ్ల కొనుగోలుపై పది శాతం ప్రత్యేక రాయితీ అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టైటన్ కంపెనీ రీజనల్ బిజినెస్ మేనేజర్ రేవతి రంగన్, టైటన్ కంపెనీ బిజినెస్ అసోసియేట్ రత్న ప్రభ పాల్గొన్నారు.

పున్నమి ఘాట్ వద్ద అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురంలోని పున్నమ్మి ఘాట్, పరిసర ప్రాంతాలలో వివిధ విభాగాల అధికారులతో కలిసి మాజీ మంత్రి,

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం పర్యటించారు. వెలంపల్లి శ్రీనివాసరావు పున్నమి ఘాట్ వద్ద చేయవలసిన అభివద్ధి పనుల గురించి పరిశీలించి విద్యుద్దీపాలను ఆధునీకరించి మరియు పున్నమి ఘాట్ నది ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వచ్చే సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని మరియు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ ఎండి ఉమర్ పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉగాది పండుగ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలను అందించాలనే ఉద్దేశంతో వై.ఎన్.ఆర్. చారిటీస్ ఆధ్వర్యంలో గురువారం గాయత్రినగర్‌లో పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైఎన్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో ఎలమంచిలి జయప్రకాష్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. వైఎన్ఆర్ చారిటీస్‌కు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. వైఎన్ఆర్ ఛారిటీస్ అధ్యక్షులు ఎలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ ఉగాది పండుగ పురస్కరించుకుని పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. తమ ఛారిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ భెల్లం దుర్గ, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతిపై ప్రభుత్వం దగా

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర బడ్జెట్లో రాజధాని అమరావతి అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని మరోసారి మోసగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి నగరాలకు స్మార్ట్ సిటీల ప్రాజెక్టు కింద రూ.50 కోట్ల చొప్పున కేటాయించి, విజయవాడ తదితర నగరాలకు మొండి చేయి చూపారని విమర్శించారు. విజయవాడ నుండి అమరావతి మెట్రోరైల్ ప్రాజెక్టు వూసేలేదని, కేవలం రూ.3 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రాజధాని అమరావతి పేరు ప్రస్తావించడానికి కూడా ఆర్థిక మంత్రి సిద్ధం కాకపోవటం సిగ్గుచేటన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. గతంలోనే అమరావతిని స్మార్ట్ సిటీగా ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్లు కేటాయించి రూ.123 కోట్లను సవరించిన బడ్జెట్లో తగ్గించారని, రూ.887 కోట్ల మేర కోత పెట్టారని పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో రూ.300 కోట్లే కేటాయించడం హాస్యాస్పదమన్నారు. సిఆర్‌డిఎకు మొత్తం రూ.500 కోట్లు మాత్రమే గ్రాంట్లు కేటాయించి సామాజిక భద్రత నిధులను రూ.121 కోట్ల నుండి రూ.84 కోట్లకు కుదించారని పేర్కొన్నారు. నూతన రాజధాని కోసం పూలింగ్, మౌలిక సదుపాయాల పేరుతో కొద్దిపాటి కేటాయింపులు చేయటం ప్రజలను మోసగించడమేనని అన్నారు. ఉన్న రాజధానికే నిధులు కేటాయించలేని ప్రభుత్వం కొత్త రాజధాని గురించి మాట్లాడటం ఆక్షేపనీయమన్నారు. కేంద్ర బడ్జెట్లో అమరావతికి గత ఆరేళ్ల నుండి నిధులు కేటాయించలేదని, అయినా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడంలేదని పేర్కొన్నారు. రాజధాని భూములు అమ్మి సొమ్ము చేసుకోవాలనే దష్టి తప్ప, రాజధాని అభివద్ధి ఊసేలేదని, రాజధాని విషయంలో మోసగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రత్యేక హోదా సాధన ద్వారానే

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, రాష్ట్రాల హక్కుల కోసం పోరాడటమే పొట్టి శ్రీరాములుకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. తెలుగువారి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాలు చేస్తే, నేటి పాలకులు తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్, తెలుగు ప్రజల ప్రయోజనాలను కేంద్రం ముందు తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ సత్యనారాయణపురంలో అభివద్ధి కమిటీ ఆధ్వర్యాన గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు విషయంలో ద్రోహం చేసిందన్నారు. రాజధానికి నిధులు, వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటం, కడప ఉక్కు, విద్యా, వైద్య సంస్థల ఏర్పాటును విస్మరించిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగువారికి, ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిన కేంద్రాన్ని నిలదీసి హక్కులు సాధించుకోవడమే పొట్టి శ్రీరాములుకు ఘనమైన నివాళి అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొట్టి శ్రీరాములు త్యాగాలను స్ఫురణకు తెచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, రాజధానిలో విగ్రహం ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు ఆశయ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు నున్న కష్ణ, వర్తక సంఘం అధ్యక్షులు మైలవరపు రామకష్ణారావు, పౌర సంక్షేమ సంఘం నాయకులు బి.రమణారావు, ఎం.మురళీకష్ణ, ఎస్.సాగర్, మోహనాచారి, నాగభూషణం, సత్యనారాయణ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాబూరావు

విఎంసిలో పొట్టి శ్రీరాములు జయంతి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు గురువారం జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన తుది శ్వాస వరకు ఆంధ్రజాతి ఐక్యత కొరకు పోరాడి అమరజీవిగా చరిత్రకెక్కారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని జరుపుకోవడము మన అందరి బాధ్యత అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కషి చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ అయన ఆశయాలను గుర్తు చేసుకోవలసిన ఆవశ్యకత అందరిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు.సి.డి శకుంతల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, హెల్త్ ఆఫీసర్లు డా.సురేష్ బాబు, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు , వి.ఎం.సి.అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ వినతి

ప్రజాశక్తి-తిరువూరు: తమ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 20న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్నట్లు తిరువూరు ఐసిడిఎస్ కార్యాలయ యుడిసి చైతన్యకు గురువారం సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదర్శి కె.నాగమణి, సుశీల, శ్రీలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, సుశీల వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 ఇవ్వాలని, ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ పెట్టాలనే యోచన విరమించుకోవాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. **ప్రజాశక్తి-నందిగామ:** అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 20న చలో విజయవాడ నేపథ్యంలో నందిగామ ఐసిడిఎస్ అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదర్శి కె.సరళ,షేక్.ఖాత్‌జా, సుజాత, రోజు మేరీ పాల్గొన్నారు.

తిరువూరులో...

బెంచీలు ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కెవిఆర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సౌకర్యంగా బెంచీలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయిక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్ష హాల్లో బెంచీలు సక్రమంగా లేకపోవడంతో పాటు శిథిలావస్థకు చేరి వాటిపై రంధ్రాలు పడటంతో పరీక్ష రాయడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరీక్ష హాల్లోకి ప్లెయిన్ ప్యాడ్లు అనుమతించాలని కోరారు.

నైనవరం సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ పి.నైనవరం గ్రామాన్ని స్వచ్ భారత్ మిషన్ టీం గురువారం సందర్శించింది. చెత్త నుంచి సంపదను ఎలా వస్తుందో అన్న అంశంపై టీమ్ సభ్యులు తబితా, సుజాత పరిశీలన చేశారు. దానిపై వారు సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ రూరల్ ఈ.ఓ.పిఆర్డీ శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ బట్టా సోమయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్.చెన్నకేశవ రావు, పాల్గొన్నారు.

నందివాడ ఎస్ఐగా శిరీష బాధ్యతల స్వీకరణ

నందివాడ : నందివాడ నూతన ఎస్ఐగా పి.శిరీష గురువారం బాధ్యతలు చేపట్టారు. మచిలీపట్నంలోని స్పెషల్ బ్రాంచ్ నుండి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఆమె గూడూరు తదితర పోలీస్ స్టేషన్లలో సేవలందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. రోడ్డును దాటుతున్న దాములూరు గ్రామానికి చెందిన బొజ్జగాని సురేష్ (40)ను బూడిద లారీ ఢీకొట్టింది. దీంతో సురేష్ అక్కడికక్కడే మరణించాడు.

భూమి సమస్య పరిష్కరించాలి

విస్సన్నపేట: మండలంలోని తెల్లదేవరపల్లిలో 280 బై 340 సర్వే నెంబరు వరకు సుమారు 300 ఎకరాల భూమిని 150 కుటుంబాల వారు ఏడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. అయితే మూడేళ్ల నుండి ఈ భూమి రెడ్‌మార్క్‌లో ఉందని విస్సన్నపేట తహశీల్దారు తెలపడంతో ఆ భూమిసాగుదారులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదని పేర్కొంటూ గురువారం ధర్నా నిర్వహిచారు. తెల్లదేవరపల్లి రోడ్డుపై భూమికి సంబంధించిన పేదలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డి హరినాథ్ మాట్లాడుతూ ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈనెల 19న తిరువూరులో జరిగే సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెల్లదేవరపల్లికి చెందిన భూమి సాగుదారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం జరిగాయి.

కలెక్టరేట్ (కృష్ణా) : తెలుగు మాట్లాడేవారంతా ఐక్యంగా ఉండాలనే సంకల్పంతో పొట్టి శ్రీరాములు సత్యాగ్రహం చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ డిఆర్వో వెంకటేశ్వర్లు తదితర అధికారులతో కలసి కలెక్టర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** చల్లపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి నివాళులర్పించారు. కార్యదర్శి పి.సుకుమార్, వార్డు సభ్యురాలు ఉప్పల వెంకటేశ్వరమ్మ, జూనియర్ అసిస్టెంట్ ఎం.సంధ్య, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులు అన్నవరపు పాండురంగారావు నివాళులర్పించారు. **పెదపారుపూడి :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి సీతామహాలక్ష్మి, యుపిఆర్డి ఎం నాగిరెడ్డి, ఏవో రమణారావు పంచాయతీ కార్యదర్శులు బి సాగర్ రాణి, సిహెచ్ ఆంజనేయులు నివాళులర్పించారు. పెదపారుపూడి సచివాలయంలో ఇఒపిఆర్డి ఎం.నాగిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఆంజనేయులు, సచివాలయ మహిళా పోలీస్ ఉప్పలపాటి నాగలక్ష్మి విజయ్ భూషణం, దోసపాడులో పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, సిహెచ్ శ్రీనివాసరావు, చిన్నపారుపూడి సచివాలయంలో నరేష్ పెదపారుపూడి పోలీస్స్టేషన్లో ఎస్ఐ పి నాగ కళ్యాణి అప్పారావు, కనకారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దొండపాడు రాంబాబు నివాళు లర్పించారు. **గన్నవరం (ఉంగుటూరు) :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వి.సరోజినీ, ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు, ఇ.ఓ (పి.ఆర్ అండ్ ఆర్.డి) ఎం.అమీర్ బాష నివాళులర్పించారు. **గుడ్లవల్లేరు :** వాసవి క్లబ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో డాక్టర్ కొల్లిపర సత్యనారాయణ సహకారంతో చలివేంద్రాన్ని గురువారం స్థానిక సెంటర్లోని కామదేను ఆటోమొబైల్ షాపులో ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ ప్రాంతీయ అధికారి అవగాహన పర్యటన కార్యక్రమంలో భాగంగా ముప్పిడి గంగాధర వెంకట విశ్వేశ్వర గుప్తా జయప్రద దంపతుల సహకారంతో 130 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. బొడ్డు హెర్నియా తో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికి రూ.30 వేలు ఆపరేషన్ నిమిత్తం డాక్టర్ సత్యనారాయణ అందజేశారు. ప్రతినెలా పెన్షన్ నిమిత్తం ఐదుగురికి రూ.200 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, గాదే మోహన్ బాబు, బొచ్చు నాగ వెంకట సుదర్శన్, మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కొల్లిపర అనసూయ, చిట్టూరి కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** మండల ప్రజా పరిషత్లో ఎంపీపీ అనగాని రవి, ఎంపీడీవో ఇన్చార్జ్ జె ఎస్ ఆర్ కె ప్రసాద్, ఎం. పి టి సి సభ్యులు పడమటి రంగారావు నివాళులర్పించారు. **ఘంటసాల :** శ్రీకాకుళం గ్రంథాలయంలో అధికారిణి దారా సుజాత, అంగన్ వాడీ టీచర్ ఏ.కనక దుర్గ, పాఠశాల ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

అవనిగడ్డ : వైసిపి కార్యాలయం వద్ద రైతు విభాగం జోనల్ అధ్యక్షులు కడవకొల్లు నరసింహారావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి, అపుల్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్న, కొనకళ్ళ రామ్మోహనరావు, విసంశెట్టి నవీన్, కోడూరు శ్రీనివాస్, పవన్, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు నివాళులర్పించారు. బండే రాఘవ, బచ్చు రఘునాథ్, గుంటూరు వినయ్వర్మ, శ్రీనివాసరావు, మాచవరపు ఆదినారాయణ, షేక్ బాబావలి, మొగల్ మురాద్, పుల్లగోరు రాజేంద్రరావు, యలవర్తి ఆది, మెగావత్ గోపి, చెన్ను గాంధీ, కోట సాయి పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతిదేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్చార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి, సూపరింటెండెంట్ అతావుల్లా సిబ్బంది పాల్గొన్నారు. డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పి మహబూబ్ బాషా నివాళులర్పించారు. సిఐ జి.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైనందున హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న విజయవాడ ధర్నా చౌక్లో తలపెట్టిన అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి తెలిపారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

వాల్పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రమాదేవి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నా ఎలాంటి ఎదుగుదల లేని పరిస్థితుల్లో అంగనవాడీ వర్కర్లు ఉన్నారన్నారు. మినీ సెంటర్లని మెయిన్ సెంటర్లుగా మార్చాలనీ, సీనియార్టీని బట్టి ప్రమోషన్లు ఇవ్వాలనీ, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షల ఇవ్వాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ సెక్టార్ లీడర్లు కె.లక్ష్మి సిహెచ్ నాంచారమ్మ,శివ పార్వతి, సౌజన్య, సుజాత స్వర్ణలత, మల్లీశ్వరి పాల్గొన్నారు.**గన్నవరం :** ఈ నెల 20న విజయవాడ అలంకార్ సెంటర్లో జరిగే అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర ధర్నాలో గన్నవరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ అంతా పాల్గొంటారని గురువారం సిడిపిఓ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. శివలీల,కనకదుర్గ, రాణి, సిఐటియు నాయకులు కళ్యం వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

ఆశాల వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి

సమస్యల పరిష్కారం కోరుతూ మచిలీపట్నంలోని డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం ఎదుట ఈనెల 21న ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ పురిటిగడ్డ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ విజయరావుకు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. యూనియన్ నాయకురాలు పెనుమాక ప్రశాంతి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో గత 15 సంవత్సరాలుగా పేద గర్భిణీలు, బాలింతలు, శిశువులకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని వివరించారు. వైద్యాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న ఆశా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి పాల్గొన్నారు

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్బాబు

చింతలపాడు మృతులకు పరిహారం మంజూరు

అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు వెల్లడి

ప్రజాశక్తి-అవనిగడ్డ

గతేడాది చల్లపల్లి శివారు కాసానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరైనట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. గురువారం వైసిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాసా నగరం వద్ద జరిగిన ప్రమాదంలో మరణించిన ఐదుగురు చింతలమడ వాసులకు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు, ప్రమాదంలో గాయపడిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేలు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగీకరించినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాద మృతులకు ఎక్కడా పరిహారం ఇవ్వడం లేదనీ, అడిగిన వెంటనే అంగీకరించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతోపాటు మృతదేహాలకు పోస్టుమార్టం త్వరితగతిన నిర్వహించేలా చూశామన్నారు మరణించిన వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు సహాయం చేశామన్నారు. పరిహారం ఇవ్వాలని గతంలోనే జిల్లా కలెక్టర్ ద్వారా సీఎంకు లేఖ రాశామన్నారు. ఈ ఈ విషయాలన్నీ తెలిసి దీనిపై మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ దీక్షలంటూ రాజకీయాలు చేశారని ఎమ్మెల్యే విమర్శించారు.

రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం

రంగు మారిన ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని ఇటీవల సిఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసి నివేదించగా వెంటనే కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రమేష్ బాబు చెప్పారు. గతంలో నిలిచిపోయిన కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించినట్లు చెప్పారు మోపిదేవి మండలంలో ధాన్యం కొనడం లేదని కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని తడిసి రంగు మారిన ధాన్యమును ఆరిన తర్వాత తీసుకోవాలని ఆర్బికే సిబ్బందికి చెప్పగా ధాన్యం కొనడం లేదని టిడిపి నేతలు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. మొత్తం కొనుగోలు చేస్తామని ఎక్కడన్నా సమస్యలు తలెత్తితే వెంటనే తనకు ఫోన్ చేస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఈ ఈ సమావేశంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు ఏపీ వ్యవసాయ మిషన్ మండల కన్వీనర్ మతి వెంకట సత్యనారాయణ మాజీ సర్పంచ్ సైతం బాబురావు తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

పవన్ సిఎం కావటం ఖాయం

జనసేన కోడూరు మండల అధ్యక్షులు గంగయ్య

ప్రజాశక్తి-కోడూరు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుపొందటం ద్వారా తమ పార్టీ అధినేత పవన్కళ్యాణ్ సిఎం కావటం ఖాయమని జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య చెప్పారు. గురువారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. మచిలీపట్నంలో జరిగిన పదో

ఆవిర్భావ సభను విజయవంతం చేసిన కోడూరు మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశామన్నారు. కోడూరు మండలం నుండి పెద్ద ఎత్తున మచిలీపట్నం తరలి వెళ్లారని వివరించారు. కొంతమంది నాయకులు, కార్యకర్తలు అవనిగడ్డ మీదుగా మచిలీపట్నం వెళ్లారన్నారు. మరి కొందరు ఉల్లిపాలెం-చిన్నాపురం మీదుగా మచిలీపట్నం చేరుకున్నారని వివరించారు. ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ను ముఖ్యమంత్రి చేసే విధంగా ప్రతి కార్యకర్త కూడా కష్టపడాలని కోరారు.

ఆదర్శప్రాయుడు బచ్చుల అర్జునుడు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

మండల కేంద్రమైన బాపులపాడులోని టిడిపి కార్యాలయంలో కీర్తిశేషులు, శాసనమండలి సభ్యులు, గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకుడు బచ్చుల అర్జునుడు సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. టిడిపి మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపునేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు యనమదల వెంకయ్యరావు మాట్లాడారు. వీరగెడ్డి పాపారావు, తుమ్మల జగన్, అట్లూరి శ్రీనివాసరావు,కొండపల్లి వెంకన్న, అమృతపల్లి సూర్యనారాయణ, మందాది రవీంద్ర, చలసాని శ్రీనివాసరావు, గోళ్ళ నాగమల్లేశ్వరరావు, బొల్లిగర్ల వెంకటేశ్వరరావు, అచ్చిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో బచ్చుల అర్జునుడు చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.

అర్జునుడుకు నగరపాలక సంస్థ కౌన్సిల్ నివాళి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షత గురువారం నిర్వహించాల్సిన మచిలీపట్నం నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం వాయిదా పడింది. మాజీ చైర్మన్ బచ్చుల అర్జునుడు మృతికి కౌన్సిల్ సభ్యులు సంతాప తీర్మానం చేశారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు బచ్చుల అర్జునుడు ఆత్మశాంతి కోసం రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు. అర్జునుడును ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుండి అంచలంచెలుగా ఎదిగి ప్రజల మనస్సులను ఆకట్టుకున్న మహోన్నతుడని కొనియాడారు. 1995 నుంచి 2000 వరకు బందరుకోట పీఏసీఎస్ అధ్యక్షుడిగా పని చేసి కేడీసీసీబీ వైస్చైర్మన్, 2000 నుంచి 2005 వరకు మచిలీపట్నం మునిసిపల్

నివాళులర్పిస్తున్న మేయర్

చైర్మన్, 2017లో శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా పదవులను అలంకరించారన్నారు. వివిధ హోదాల్లో పనిచేసినా అందరితో ఎంతో స్నేహభావంతో ఉండేవారని గుర్తుచేశారు. అందరినీ కలుపుకుంటూ క్రమశిక్షణతో ముందుకు వెళ్తూ మున్సిపల్ చైర్మనుగా ఆయన చేసిన పనులను మచిలీపట్నం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. పలువురు టిడిపి కార్పొరేటర్లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అర్జునుడి జ్ఞాపకార్థంగా బందరు ప్రధాన మున్సిపల్ పార్కులో కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, షటిల్ కోర్టుకు ఆయన పేరును పెట్టాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశం సంతాప తీర్మానంతో వాయిదా వేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కార్పరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, పెదఆవుటపల్లి

ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్‌ఓసి నెం: 2/23 — ది.15-3-2023

కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద ఆవుటపల్లి పంచాయతీ నందు ఈ క్రింది పనులు మరియు వివిధ మెటీరియల్ సప్లయి చేయుటకు 2023-2024 సం॥నకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతిపై మరియు వివిధ మెటీరియల్స్ సప్లయ్ చేయుటకు సీల్డు టెండర్లు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహణకుగాను మరియు వివిధ మెటీరియల్ (వస్తువులు) సప్లయ్‌కి టెండర్లు ది.20-3-2023 తేదీ సోమవారం మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు గ్రామపంచాయతీ కార్యదర్శిచే లేక వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు అప్పటికి హాజరయిన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఈ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకోగలరు. పాత వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వ.నెం	పని వివరములు	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంకుల మోటారు ఆపరేటర్లు 8 మంది వ్యక్తుల సేవలు	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.8000
2.	శానిటేషన్ నిమిత్తం స్వీపర్ల సేవలు 10మంది వ్యక్తులు	॥	రూ.10,000
3.	ఎలక్ట్రిషియన్ పనులు చేయుటకు- 2 వ్యక్తుల సేవలు	॥	రూ.2,000
4.	కంప్యూటర్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	॥	రూ.1,000
5.	ట్రాక్టర్ డ్రైవర్స్ - లైసెన్స్ ఉండాలి - 1 వ్యక్తి సేవలు	॥	రూ.1,000
6.	మెటీరియల్ సప్లయ్‌కి 1) ఎలక్ట్రికల్ వస్తువులు సప్లయ్ 2) మోటారు సామాన్లు, పైప్‌లైను 3) శానిటేషన్ సామాన్లు 4) స్టేషనరీ సామాన్లు	 ॥ ॥ ॥ ॥	 రూ.10,000 రూ.10,000 రూ.10,000 రూ.5,000
7.	పాత ఇనుప సామాన్లు, పేపర్లు వేలం	॥	రూ.2,000

నోటు : 1) టెండర్ల విషయము పూర్తి అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.
2) గ్రామపంచాయతీ నిధులను బట్టి పేమెంట్ చేయబడును.
3) వ్యక్తులు పనులకు సరిగా హాజరు కాకపోతే పనిలో నుండి తీసివేయబడును.
4) ఏ కారనము చేతనైనా టెండరు వాయిదా వేయు అధికారము గ్రామపంచాయతీ కార్యదర్శికి కలదు.

సం॥ ××××××
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెద ఆవుటపల్లి.

గ్రామ పంచాయతి కార్యాలయము, మేడూరు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. — తేది:

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మేడూరు గ్రామపంచాయతి పరిధిలో 2023-2024 సం॥మునకు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 24-03-2023న ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 2.00 లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1. 2. 3.	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్-2 (ఇద్దరు) పారిశుధ్య సిబ్బంది-2 (ఇద్దరు) ఎలక్ట్రీషియన్-1 (ఒక్కరు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	గ్రూపు టెండర్లకు రూ. 5000/- (లేదా) వ్యక్తిగత టెండర్లకు 1000/-లు లేదా హామీపత్రం

గమనిక: ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటర్ టెండర్లు అనుభవము వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును.

(సం) కె.బి.వి.ఎన్.ఎం.స్వామి
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, మేడూరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, కొయ్యూరు

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.10/2023 — తేది:15-03-2023

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కొయ్యూరు గ్రామపంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సం॥ కాలము పనిచేయుటకు గాను ది.23-03-2023వ తేదీ ఉదయం 10-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12.00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరాలు	వ్యక్తులు	టెండరు పనికాలము	ధరావత్తు
1.	స్వీపర్లు	2	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంట్ ఇవ్వబడును.

సం// కొల్లి వీర వెంకట సత్యనారాయణ
సర్పంచ్
గ్రామ పంచాయతి, కొయ్యూరు

సం// కె.సురేష్‌బాబు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, కొయ్యూరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, పాములలంక

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 01/2023 — తేది : 15-03-2023

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, పాములలంక గ్రామపంచాయతీలో ఈ దిగువన తెలిపిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరుగా ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు 21-3-2023 మంగళవారం ఉదయం 11 గం.లకు టెండర్లు ఈ దిగువన సంతకం చేసిన వారిచేగానీ వారి అనుమతి పొందన వారిచేగానీ స్వీకరించబడును. సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూలులో మిగతా విషయాలు పంచాయతీ కార్యాలయం పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	చేయవలసిన పని	కావల్సిన పని వారి సంఖ్య	పని చేయవలసిన కాలములు	టెండరు ధరావత్తు
1.	ట్యాంకు వాచర్	1	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.1000/-లేదా హామీదారుసర్టిఫికెట్ ఇంటివిలువ ధృవపత్రము
2.	ఎలక్ట్రీషియన్	1	॥	॥

కార్యదర్శి నోట్ :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. నగదు నిల్వలను బట్టి జీతాలు బట్వాడా చేయబడును. అంగీకార అగ్రిమెంటు వ్రాసి ఇవ్వవలెను. పంచాయతీకి సంబంధించిన ఏ పనైనా చేయుటకు సిద్ధపడువారు కావలెను. మరియు సదరు టెండర్ల విషయంలో గ్రామపంచాయతీదే తుది నిర్ణయమై వుండును.

సం/- శ్రీ శీలం రమేష్
సర్పంచ్
గ్రామపంచాయతీ, పాములలంక

సం/- దారావతు తావీర్యా
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ పాములలంక

శీతకన్ను

(మొదటి పేజీతరువాయి)

విస్తరణకు సంబంధించి రూ.22 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. విమానాశ్రయ విస్తరణ నేపథ్యంలో పూలింగ్ విధానంలో సేకరించిన భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కౌలు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. విజయవాడ - రాజధాని అమరావతి మధ్య ఏర్పాటు చేయాల్సిన మెట్రో రైలు కారిడార్ ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. గుణదల ఫ్లైఓవర్‌కు దాదాపు రూ.70 కోట్లు, కృష్ణా నీటి పైపులైన్ల ప్రాజెక్టుకు రూ.30 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపినా ప్రయోజనం శూన్యం.

విజయవాడకు నిధులు శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

లేదనే సామెతలా ఉంది వన్‌టౌన్‌లో స్టేడియం నిర్మాణం ఊసేలేదు.

కేటాయింపులు జరుపుతున్నా ఖరు చేయడంలేదు

ఎంఎల్‌ఏ గద్దె రామమోహనరావు

బడ్జెట్లో కేటాయింపులకు, వాస్తవ ఖర్చులకు ఏమాత్రం సంబంధం లేదని విధంగా ఉంటోంది. కేటాయింపులు జరుపుతున్నా ఖర్చు మాత్రం చేయడం లేదు. ఎక్కడ చూసినా రోడ్లు అధ్వారంగా ఉన్నాయి.

పారిశ్రామికీకరణకు జీరో బడ్జెట్

టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు

జిల్లాలో పారిశ్రామికీకరణకు కేటాయింపులు లేవు. జగ్గయ్యపేట ప్రాంతంలో దుస్తుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రతిపాదన వచ్చింది. కానీ కనీసం దానిని పరిగణలోకి తీసుకోలేదు.

విద్యా రంగానికి అరకొర కేటాయింపులు

ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి పవన్‌కుమార్

గత ఏడాదితో పోలిస్తే 0.2 శాతం నిధులు తగ్గాయి. విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారం కేవలం మాటలకే పరిమితమైంది.

అన్ని వర్గాలకు ప్రాధాన్యత

ప్రముఖ విద్యావేత్త శరత్ కుమార్

బడ్జెట్లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత లభించింది. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

IN.THE COURT OF I ADDL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 1117 /2020

BETWEEN:-
UNION BANK OF INDIA, MAIN BRANCH VIJAYAWADA, REPTD. BY ITS BRANCH MANAGER ...PLAINTIFF
AND
D.V.Pavithra Lakshmi And Another ....DEFENDANTS

1st Defendant:- Dokuparthi Venkata Pavitra Lakshmi W/o.Yasoda Krishna, Hindu,. aged 35 years, residing at Door. No.5-7/2-2/ 18, Opp; Telminal Church, K.L.Rao Nagar, Chittingagar, Vijayawada-1 within the Jurisdiction of JCJC, Vijayawada.
2nd Defendant:- G.Ramadevi W/o.Krishna Kumar, Hindu, aged 38 years, residing at GF-2, Lakshmi Nilayam, Kothapet, Vijayawada, within the Jurisdiction of JCJC, Vijayawada.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 23-03-2023 for your appearance. Therefore you are hereby directed to appear on 23-03-2023 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com., B.L., ADVOCATE
 # 41-9-18, L.R.K. Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13.

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. NO. 193 OF 2016

Between :
Settaluri Ramanujan ... Plaintiff
And
Settaluri Sai Pavan and 7 others .... Defendants

టు : (3వ ప్రతివాది) :
శెట్టలూరి కనకవల్లి సాయికీర్తన, తండ్రి : లేటు శ్రీనివాసన్, నివాసం : డోర్ నెం. 23-23-1/12, శివరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ.

పై నెంబరు దావా నందు 3వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ, ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 31-03-2023వ తేద ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలుపగలరు. లేనియెడల మీపరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //

కె.వి.యస్.సత్యనారాయణమూర్తి,
అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 9849643848

IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
EP 321/2015 in OS 471/2009

Between:-
Saineedi Venkata Subba Rao... DHR
and
Konangi Mohan Babu ....JDR

పై నెంబరు Execution Petition నందు DHR కు రావలసిన డిక్రి బాకీ వసూలు నిమితం దిగువ షెడ్యూలు దాఖలా JDR యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములుగా గల స్థిరాస్తిని ది.10-04-2023 వ తేదిన ఉదయం గం॥10.30.ని॥లకు లగాయతు కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం పాట వేయబడును. కావలసిన వారు వేలం పాటలో నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గోనవచ్చును.

Sechedule-A: with in the office limits of Vijayawada Registration District, Patamata Sub-Register and Vijayawada Municipal Corporation area, Krishna District, Immovable Property which is house site measuring 300 square yards equi valent to 250.839 square meters under patamata Village RS.No.194/4A Situate at New RTC Colony, Patamata Vijayawada in old Municipal ward No.32A New Muncipal ward No.60, Old Municipal Assessment No.31726B, New Assessment No.246563, old D.No. 74-13-4/1, New D.No.74-12-4/2 and with in the following Boundaries: East: Property of Vallabhaneni Venkata Subbamma 34.0Feet, South: Property of Vallabhaneni Venkata Subbamma 75.0Feet, West: Municipal Corporation Road 38.0Feet, North: Property of Hanumanthu Swarna Prasad 75.0 Feet.

with in the above said four boundaries a total extent of house site measuring 300 square yards or 250.839 Square meters house site out of which undivided unspecified joint share of 50.0 square yards or 41.806 Square Meters of House Site.

Sechedule-B: with in the location & area of site specified in Sechedule -A, Western side part of RCC residential house plat constructed in Plinth area of 681.0 square feet in the ground floor of building constructed in total extent of schedule -A referred site, bearing no. 74-12-4/2 situate at new RTC Colony, Patamata Vijayawada and being bounded by East: Property of Vivekanandan Madhavan abutting stair case passage,South: Property of Vallabhaneni Venkata Subbamma,West: Municipal Road North: Common Joint pathway and Compound wall.

With in the above said four boundaries, Residential house Flat constructed in an extent of 681.0 Square feet plinth area, on western side part of the ground floor of the building along with all wooden furnitures, doors, windows, bathroom, Latrine, Electricity service connection and its fittings, along with common joint passage rights and the common water etc., facilities along with all easenientarg rights. The Market valution of the sehedule Properties is Rs.28,50,000/-
DHR Value: 5,00,000/-
Ameena Value: 10,00,000/-
వేలం తేది: 10-04-2023
తదుపరి వాయిదా తేది: 17-04-2023.

Marupeddi Raj Kumar VNM, B.Sc.,L.L.B., Advocate
D.No: 39-8-14/1, Pydaiah Street, Labbipet, Vijayawada- 520 010.
Cell: 9848421199

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.No.39 OF 2023 IN O.S.No.424 OF 2023

Between:-
Chillimuntha Koteswara Rao, S/o.Ananiah, R/o.Nunna Village, Vijayawada Rural and Mandal, Krishna District. ...Petitioner
And
Gochipata Appa Rao, S/o.Nagaiah, D.No.43-106/1-26, Andhra Pathirika Colony Ajith Singh Nagar, Vijayawada, Krishna District-520015. ...Respondent

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది మరియు పై నెంబరు I.A.No.39/2023 నందు రెస్పాండెంట్ అయివున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ది.23-03-2023 వ తేదీన వాయిదా వేసినారు. కావునా మీరు గాని మీ తరుపున న్యాయవాది గారు గానీ ది.23-03-2023 వ తేదిన ఉదయం గం॥10-30ని॥లకు పైన తెల్పిన శ్రీ కోర్టు వారి ముందు హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా:-23-03-2023

T.KIRAN BABU
P.SURESH
Advocate,
Opp ITI College,
Vijayawada.

IN THE HIGH COURT OF JUDICATURE OF TELANGANA AT :: HYDERABAD
F.C.A.NO. 134 OF 2022

BETWEEN:
MYNENI KUSUMA SRAVANTHI, .. PETITIONER/APPELLANT
AND
MYNENI RAJESH BABU, ... RESPONDENTS/ RESPONDENTS

RESPONDENT:
MYNENI RAJESH BABU, S/o. Krishna Mohan, Aged about 33 years, Occ:Business, R/o. FlatNo.G4, Siddhartha Nagar,6th Lane, Beside Seven Days Restaurant, Vijayawada -520010.

The Appellant herein have filed the above Family Court Appeal against Respondent. The Hon'ble Court was pleased to order Paper Publication for appearance of Respondent in the above Complaint and the Matter is posted to **31.03.2023.** Therefore you are hereby appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this Notice.

// By Order of the Hon'ble High Court of Judicature, Telangana,Hyderabad, At: Telangana

M.KRISHNA CHAITANYA
ADVOCATE,
FLAT NO.301, VISHNU NEST APTS,
MADHAPUR, HYDERABAD

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ
I.P. No. 74/2021

Between:
Padala Gopi ... Petitioner
AND
T. Venkata Ramana & Others .... Respondents

To,
R-2: K. Satyanarayana, R/o. Kedari Street, Madhuranagar, Vijayawada-11.
R-4: N. Srikanth, D.No. 21-12-152/3, Kedari Street, Madhuranagar, Vijayawada-11.
R-6: R. Praveen, S/o Brahmam, D.No. 21-12-110/3, Kedari Street, Madhuranagar, Vijayawada-11.
R-8: Atkuri Nani, R/o. Near D.No.21-12-147, Kedari Street, Madhuranagar, Vijayawada-11.
R-12: Sattireddy Janardhana Rao, R/o. Ramalayam Street, Madhuranagar, Vijayawada-11.
R-14: Kormudi Subramanyam, R/o. Ramalayam Street, Madhuranagar, Vijayawada-11.

పైన తెలిపిన రెస్పాండెంట్లు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా పై వారికి నోటీసులు ఆర్డరు చేసియున్నారు. కాబట్టి పై తెలిపిన రెస్పాండెంట్లు **ది.10-04-2023న ఉదయం గం.10.30 ని.లకు** స్వయముగా గానీ, తమ లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న తెలియచేయవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై తెలిపిన రెస్పాండెంట్లకు పరోక్షముగా కేసు తీర్మానించుదురని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి అనుమతితో ///

VIJAYAWADA
Dt.16-03-2023

M. SIVA RAMBABU
Advocate for Petitioner
Nulakapet, Tadepalli,
Guntur Dist. Cell: 7659898985

గ్రామపంచాయతీ కార్యాలయం, చినపులిపాక

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, చినపులిపాక గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.23-3-2023వ తేదీ మధ్యాహ్నం 3.గం.ల వరకు బొడ్డపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	మోటారు ఆపరేటర్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
2.	స్వీపరు	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-

నోటు: సదరు టెండరుదారులకు శ్రీ కలెక్టర్ (పరిధి) మచిలీపట్నం, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు వచ్చిన తదురి మాత్రమే గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే జీతం చెల్లించబడును. టెండరు షరతులకు లోబడి మాత్రమే పనిచేయవలెను.

సం॥ యస్.అంజనాదేవి
పంచాయతీ కార్యదర్శి,
చినపులిపాక గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, బొడ్డపాడు

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, బొడ్డపాడు గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.23-3-2023వ తేదీ మధ్యాహ్నం 3.గం.ల వరకు బొడ్డపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	మోటారు ఆపరేటర్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
2.	స్వీపరు	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-

నోటు: సదరు టెండరుదారులకు శ్రీ కలెక్టర్ (పరిధి) మచిలీపట్నం, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు వచ్చిన తదురి మాత్రమే గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే జీతం చెల్లించబడును. టెండరు షరతులకు లోబడి మాత్రమే పనిచేయవలెను.

సం॥ యస్.అంజనాదేవి
పంచాయతీ కార్యదర్శి,
బొడ్డపాడు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, దేవరపల్లి

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, దేవరపల్లి గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.23-3-2023వ తేదీ మధ్యాహ్నం 2.గం.ల వరకు బొడ్డపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	3	01-04-2023 నుండి 31-03-2024	500/-
2.	ట్యాంక్ ఆపరేటర్	3	01-04-2023 నుండి 31-03-2024	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-

నోటు: సదరు టెండరుదారులకు శ్రీ కలెక్టర్ (పరిధి) మచిలీపట్నం, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు వచ్చిన తదురి మాత్రమే గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే జీతం చెల్లించబడును. టెండరు షరతులకు లోబడి మాత్రమే పనిచేయవలెను.

సం॥ బి.సుభాష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
దేవరపల్లి గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఐలూరు

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, ఐలూరు గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.23-3-2023వ తేదీ మధ్యాహ్నం 2.30 గం.ల వరకు బొడ్డపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
2.	ట్యాంక్ ఆపరేటర్	3	01-04-2023 నుండి 31-03-2024	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-

నోటు: సదరు టెండరుదారులకు శ్రీ కలెక్టర్ (పరిధి) మచిలీపట్నం, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు వచ్చిన తదురి మాత్రమే గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే జీతం చెల్లించబడును. టెండరు షరతులకు లోబడి మాత్రమే పనిచేయవలెను.

సం॥ బి.సుభాష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
ఐలూరు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, గుర్విందపల్లి

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, గురివిందపల్లి గ్రామపంచాయతీ నందు కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు సీల్డు టెండర్లు ది.23-3-2023వ తేదీ మధ్యాహ్నం 3.00 గం.ల వరకు బొడ్డపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ క్రింది సంతకం చేసినవ వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లును స్వీకరించబడవు. వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	పోస్టుల సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
2.	ట్యాంక్ ఆపరేటర్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	500/-

నోటు: సదరు టెండరుదారులకు శ్రీ కలెక్టర్ (పరిధి) మచిలీపట్నం, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు వచ్చిన తదురి మాత్రమే గ్రామపంచాయతీ నిధుల లభ్యతను అనుసరించి మాత్రమే జీతం చెల్లించబడును. టెండరు షరతులకు లోబడి మాత్రమే పనిచేయవలెను.

సం॥ బి.సుభాష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గుర్విందపల్లి గ్రామపంచాయతీ.

ధాన్యం డబ్బులు ఎందుకు చెల్లించరు ? : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు చెల్లింపుల్లో రాష్ట్రప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం శివారు రాజారావుపేటలో

మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పట్టించుకోవటం లేదన్నారు. లంకపల్లి, అమీనాపురం రోడ్లు నిర్మించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. పామర్రు నియోజకవర్గంలో ఇసుక, మద్యం మాఫియా రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, మోటూరు వెంకటసుబ్బయ్య, లింగమనేని బాబూరావు, అమ్మిరెడ్డి ఓం శివయ్య, అబ్బాస్, రాజేష్, యార్లగడ్డ రామాంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఘంటసాల

వాతావరణ శాఖ సూచనల మేరకు శుక్ర, శని, ఆదివారాల్లో వర్షసూచన నేపథ్యంలో మండలంలోని వరి, మినుము పంట వేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. మండలంలో ఇంకా వరి కుప్పలపై 2800 పైచిలుకు ఎకరాల్లో ఉందని, రైతులు వరి కుప్పలు తడవకుండా మందమైన టార్పాలిన్ పట్టాలతో కప్పుకోవాలన్నారు. మండలంలో మినుము, పెసర 9 వేల పై చిలుకు ఎకరాల్లో కాయతీత దశలో ఉందన్నారు. ఈ దశలో పంట వర్షానికి గురైతే నష్టం ఎక్కువగా ఉంటుందని వివరించారు. రైతులు సాధ్యమైనంత వరకూ నూర్పిడి యంత్రాలతో నూర్పిడి చేసుకుని గోడౌన్లలోకి తరలించుకోవటం లేదా టార్పాలిన్ పట్టాలతో కప్పుకోవాలని ఏవో తెలిపారు. టార్పాలిన్ పట్టాలు కావాల్సిన రైతులు ఘంటసాలపాలెం వ్యవసాయ సహాయకులు చరవాణి : 7993757475లో సంప్రదించాల్సిందిగా కోరారు.

ముంజంపల్లి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి

స్థానిక శ్రీ సుబ్రహ్మణ్యేస్వర స్వామివారిని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముంజంపల్లి శివకుమార్, ఎపి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగ రాజకుమారి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర ఉన్నారు.

గ్రామ స్వరాజ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత : కంబపు

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యం సాధనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి

మాట్లాడుతున్న పరసా జగన్

ఉందని రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు అన్నారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో వాలంటీర్లు, గృహసారథులతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో పమిడిముక్కల మండల సచివాలయాల కన్వీనర్ పర్సా జగన్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నిరంతరం పేదలు, అన్ని తరగతుల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్ కృషిచేస్తున్నారన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మంటాడ ఎంపీటీసీ సభ్యురాలు మేరుగు శ్రీలక్ష్మి, కోడెబోయిన కోటేశ్వరరావు, దారపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో వ్యవసాయ పాలిటెక్నిక్‌కు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రీకాకుళం జిల్లా నైరాలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్లో పలు పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సత్యప్రియ లలిత తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో సత్యప్రియ లలిత మాట్లాడారు. ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరక శ్రీకాకుళం జిల్లా నైరాలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ లో కళాశాల విద్యార్థులు గ్రూప్ డ్యాన్స్, చెస్, బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.జె.పద్మావతి. డా.కె.లహరి పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులు

నాక్సా ఆక్వా ల్యాబ్‌ను మార్చాలి : లకనం

నాగాయలంక : నాక్సా ఆక్వా ల్యాబ్‌ను నాగాయలంక ప్రధాన కూడలి సమీపంలోకి మార్చాలని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయలు నాక్సా సంస్థను డిమాండ్ చేశారు. గురువారం ఆయన నాగాయలంక 11వ వార్డులోని నాక్సా ఆక్వా ల్యాబ్‌ను ఆక్వా రైతు నాగిడి తాతారావుతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథార్టీ అనుబంధ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ సస్టైయినబుల్ ఆక్వా కల్చర్ (నాక్సా) ద్వారా ఎంతో ఆధునిక సాంకేతికతతో కూడిన ఆక్వా ల్యాబ్‌ను సరైన రహదారి లేని ప్రాంతంలో ఏర్పాటుచేయటం ఏమిటని ఆక్షేపించారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, భద్రిరాజుపాలెం

ఆర్.ఓ.సి. నెం. **01/2023** — **టెండరు ప్రకటన** — తేదీ : **15-03-2023**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, భద్రిరాజుపాలెం గ్రామపంచాయతీలో ఈ దిగువున తెలిపిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు లేబరుగా ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు 20-3-2023 సోమవారం ఉదయం 11 గం.లకు టెండర్లు ఈ దిగువున సంతకం చేసిన వారిచేగానీ వారి అనుమతి పొందన వారిచేగానీ స్వీకరించబడును. సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూలులో మిగతా విషయాలు పంచాయతీ కార్యాలయం పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	చేయవలసిన పని	కావల్సిన పని వారి సంఖ్య	పని చేయవలసిన కాలములు	టెండరు ధరావత్తు
1.	స్వీపర్	2	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.1000/-లేదా హామీదారుసర్టిఫికెట్ ఇంటివిలువ ధృవపత్రము
2.	ట్యాంకు వాచరు	2	॥	॥
3.	ఎలక్ట్రీషియన్	1	॥	॥
4.	కంప్యూటర్ ఆపరేటర్	1	॥	॥

కార్యదర్శి నోట్ :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. నగదు నిల్వలను బట్టి జీతాలు బట్వాడా చేయబడును. అంగీకార అగ్రిమెంటు వ్రాసి ఇవ్వవలెను. పంచాయతీకి సంబంధించిన ఏ పనైనా చేయుటకు సిద్ధపడువారు కావలెను. మరియు సదరు టెండర్ల విషయంలో గ్రామపంచాయతీదే తుది నిర్ణయమై వుండును.

సం/- శ్రీమతి కొక్కిలిగడ్డ హేమలత
సర్పంచ్
గ్రామపంచాయతీ, భద్రిరాజుపాలెం

సం/- దారావతు తావీర్యా
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ భద్రిరాజుపాలెం

సుబాబుల్ టన్నుకు రూ.5 వేలు ఇవ్వాలి

నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద రైతుల ధర్నాలో నేతలు

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-నందిగామ: సుబాబుల్ రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు టన్నుకు రూ.5 వేలు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సుబాబుల్ రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సుబాబుల్ రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షులు పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సుబాబుల్ రైతుల కోసం పాదయాత్ర చేసిన నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు గెలిచాక వారి గురించి పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుబాబుల్ టన్నుకు రూ.5 వేలు ధర కల్పిస్తానని సిఎం ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదన్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు కంపెనీ ప్రతినిధులతో మంత్రివర్గ ఉప సంఘం చర్చలు జరిపినా రైతులకు ఎటువంటి ప్రయోజనమూ కలుగలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనైనా సుబాబుల్ రైతుల గురించి చర్చించి వారికి న్యాయం చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి పేపరు కంపెనీల పక్షమా, రైతుల పక్షమా తెలియజేయాలన్నారు. సుబాబుల్ కర్ర డిమాండ్ ఉన్నా పేపర్ కంపెనీలు, దళారులు కలిసి రైతులకు ధర రాకుండా చేస్తున్నాయని విమర్శించారు. రైతులకు రక్షణగా ఉండాల్సిన మార్కెటింగ్ శాఖ చోద్యం చూస్తుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చందర్లపాడు నుంచి నందిగామ వరకు సుబాబుల్ రైతుల కోసం పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే తక్షణం జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన మార్కెటింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పేపర్ కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సుబాబుల్ రైతులకు ధర వచ్చేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం సుబాబుల్ రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు. అనంతరం నందిగామ ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యకారాచరణ కమిటీ కన్వీనర్ తుమ్మల నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యర్ర శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, రైతులు కమతం పుల్లారావు, గుదే నరసింహారావు, రామారావు, పోపూరు నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు, వేల్పుల ఏసోబు, గోపినాయక్, వి.రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు : మొండితోక

ప్రజాశక్తి-నందిగామ: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని మునేటి తీరంలో నగర పంచాయతీ నిధులు రూ.13 లక్షల అంచనా వ్యయంతో

పునరుద్ధరించిన పాత మునేటి స్కీమ్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో కొన్ని వాటర్ పైపులైన్లు లీకేజీలు ఏర్పడి దెబ్బతినడం వల్ల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురువుతున్నాయని తెలిపారు. అవసరం ఉన్న ప్రతి చోటకి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, వైసిపి పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, యాకుబ్ అలీ, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, కో ఆప్షన్ సభ్యులు దాసు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్‌ను గురువారం భవానీపురంలోని ఆయన కార్యాలయంలో పలువురు వైసిపి నాయకులు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. నీతి నిజాయితీలకు మారుపేరైన ఆకుల శ్రీనివాస్ వైసీపీలోకి రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. వైసీపీ పార్టీలో ఆకుల శ్రీనివాస్ మంచి సేవలను అందజేయగలరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పల్లెపోగు ప్రసాద్, తంగిరాల క ప, వైఎస్ఆర్ టియుసి నగర కార్యదర్శి మర్ల అనిల్, మైనార్టీ నాయకులు సలీం ఫర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

రోగికి మందులు అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 54వ డివిజన్ పంజా సెంటర్‌లో నివాసం ఉంటున్న కె.ధనలక్ష్మి పక్షవాతంతో బాధపడుతున్నారు. చికిత్స చేయించుకోవటానికి కూడా ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మిత్రుల

ద్వారా తెలుసుకున్న టిడిపి పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు, అమ్మసేవ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆర్. మాధవ వెంటనే స్పందించి గురువారం ఆమెకు నెల రోజులకి సరిపడా మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి రాజు, తమ్మిన శేఖర్, తాజుద్దీన్, రిఝువుళ్ళ, పల్లంటి అది తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పలు దేవాలయాల్లో కేశఖండన పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.20 వేలు వేతనాన్ని ఇచ్చేందుకు సిఎం జగన్ ఆదేశాలు ఇవ్వడంతో

గురువారం దుర్గగుడి కేశఖండనశాల వద్ద సిఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాలయాల జెఎసి నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ నాయీ బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘాల జేఏసీ అధ్యక్షులు గుంటుపల్లి రామదాసు, కనకారావు, అన్నవరపు బ్రహ్మయ్య, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు గొలుసు దొంగల అరెస్టు

ప్రజాశక్తి-నందిగామ: చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సబంధించి డిసిపి మేరీ ప్రశాంతి గురువారం విలేకరులకు వివరాలు తెలిపారు. నందిగామ ఎస్ఐలు కె.సతీష్, పి.సురేష్, ఎం. పండుదొర వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బందాలుగా ఏర్పడి నందిగామ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. పోలీసులకు అందిన సమాచారంతో బుధవారం సాయంత్రం గ్రామ శివారులో 65వ నెంబరు జాతీయ రహదారిపై వై జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన గొర్రె శ్రీనివాస్ చల్లా వెంకటేశ్వర్లు, కొనగాళ్ల గణేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన దేవనబోయిన మహేష్‌లను అదుపులోకి తీసుకొని

విచారించారు. సుమారు రూ.34 లక్షల విలువైన 580 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని డిసిపి అభినందించారు.

5న కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయండి


పెనుగంచిప్రోలులో...

ప్రజాశక్తి-చందర్లపాడు: వచ్చే నెల 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కొడవటికల్లు గ్రామంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లపరం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలుసైదులు, మండల అధ్యక్షులు గుమ్మళ్ల ఏడుకొండలు, రైతులు జంపాని వీరరాఘవయ్య, నాగినేని వెంకటరమయ్య, జంపాని అశోక్, కొటారు నాగేశ్వరరావు, ఎం.శివశంకర్, జంపాని రాంబాబు, రాయిడి వెంకటేశ్వరరావు, వేగినేటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** మండలంలోని పెంట్యాలవారిగూడెం గ్రామంలో సిఐటియు నాయకులు ర్యాలీ జయప్రదం కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రభుత్వం చూస్తోందన్నారు. దీనిని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జక్కులు శ్రీనివాసరావు, జి.శామ్యూల్, గోపి, మాధవరావు రామకృష్ణ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో దేశానికి మోదాని ముప్పు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజలు, కార్మికులు ఏకమై హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి గురవయ్య, రైతు సంఘం నాయకులు రామారావు, సిఐటియు మండల కార్యదర్శి ధార నాగేశ్వరరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో...

చందర్లపాడులో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-చందర్లపాడు

మండలంలోని బొబ్బిళ్లపాడు, కోనయపాలెం గ్రామాల్లో కేంద్ర బందం గురువారం పర్యటించింది. గ్రామంలో ఉన్న సాయిల్డ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్, ఎంపీయుపి స్కూల్, అంగన్వాడీ సెంటర్‌లను, మురుగునీటి పారుదల పద్ధతులు, పారిశుధ్యం, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల కుమార్, ఇఒపిఆర్‌డి సిహెచ్.శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి యం.సాయిరాం, బొబ్బెళ్లపాడు గ్రామ సర్పంచ్ గుదిబండ్ల రామ్మోహనరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీర హనుమాన్‌గౌడ్, కోనయపాలెం గ్రామ సర్పంచ్ మార్కపుడి వెంకటరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి-కంచికచర్ల

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ వి రాజకుమారి, ఎంపీడీవో కె బాల శంకరరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, హౌసింగ్ ఏఈ నరసింహారావు, వైసిపి నాయకులు పరిటాల రాము తదితరులు పాల్గొన్నారు.

సైనిక సహాయ నిధికి విరాళం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నగర పంచాయతీ పరిధిలోని మెప్మా ద్వారా భారతదేశ సైనిక సహాయనిధికి రూ.48 వేల విరాళాన్ని చెక్కు రూపంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్‌కు నందిగామ మెప్మా సిబ్బంది గురువారం పంపించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రరెడ్డి, చిరుమామిళ్ల చైతన్యకుమార్, కౌన్సిలర్ పాకాలపాటి కిరణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

22 నుండి ఇసుజు సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 22వ తేదీ నుండి ఇసుజు మోటార్స్ ఇండియా ఆధ్వర్యంలో అన్ని డీలర్‌షిప్‌ల వద్ద అన్ని వాహనాలకు ఐ కేర్ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో చక్కని డ్రైవింగ్ అనుభంవం కొరకు ప్రివెంటివ్ మెయింటెనెన్స్ చెకప్స్ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈసర్వీస్ క్యాంపు మార్చి 22 నుండి 29వ తేదీ వరకు ఉంటుందని నగరంలోని ఇసుజు డీలర్‌షోరూమ్ నందు సంప్రదించి వాహనాలను తనిఖీ చేసుకోవచ్చని తెలిపారు. చక్కటి సర్వీసింగ్‌తో పాటు వివిధ రకాలైన పరికరాలపై ప్రత్యేక ఆఫర్లు కూడా అందించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.